ప్రజాశక్తి

మంగళవారం 31 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సభకు వేలాదిగా హాజరైన ప్రజానీకం

ఉక్కు సంకల్పం.. ఉప్పెనలా జనం

మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

- మోడీ దిగొచ్చే వరకూ ఉద్యమం : స్పష్టం చేసిన నేతలు
- 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' నినాదంతో మార్మోగిన విశాఖ
- ప్రజా గర్జన సభకు పోటెత్తిన ప్రజానీకం

విశాఖలో 'ఉక్కు' నినాదం మార్మోగింది. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానంపై 'ఉక్కు' ప్రజా గర్జన సభలో ప్రజలు, కార్మికులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'సేవ్ వైజాగ్ స్టీల్' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా గర్జించారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు.. ప్రాణాలు అర్పించైనా ప్లాంట్‌ను నిలబెట్టుకుంటాం. ప్రభుత్వాలు మారకుంటే ఎంతటి పోరాటానికైనా తెగిస్తాం' - అంటూ పెద్ద పెట్టున నినదించారు. 'ఎవ్వడురా అమ్మేది..ఎవ్వడురా కొనేది' అనే ఒకే అజెండాతో రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన సోమవారం సాయంత్రం ఉక్కు నగరంలోని త్రిష్టా గ్రౌండ్స్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు ప్రజానీకం ఉప్పెనలా కదిలి వచ్చారు.

(వార్త మెయిన్ మొదటి, టాబ్లాయిడ్ 2 పేజీలో..)

విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట

వార్త 5లో..

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ జి.వి.భాస్కరరావు-లక్ష్మి దంపతులు

Deputy Manager

Dept. Sinter Plant, Vizag Steelplant

ఉద్యోగ నిర్వహణలో విశిష్ట సేవలందించి అందరి మన్ననలు పొంది మాకు బంగారు భవిష్యత్తును ప్రసాదించి నేడు "ఉద్యోగ విరమణ" చేయుచున్న మా తండ్రిగారైన శ్రీ జి.వి.భాస్కరరావు గార్కి ఇవియే "మా హృదయపూర్వక శుభాకాంక్షలు" మీ బావి జీవితం సంపూర్ణ ఆయురారోగ్యలతో ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటూ...

పెద్ద కుమారుడు : డాక్టర్ నవీన్

కోడలు : డాక్టర్ తేజశ్విని

చిన్న కుమారుడు : ప్రశాంత్

కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు

బాపూజీకి ఘన నివాళి

వార్త 4లో..

24న న్యాయవాద సంఘ ఎన్నికలు

వార్త 4లో..

ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు

నిత్యశ్రామికుడు, స్నేహశీలియైన శ్రీ తిరుకోటి చిరంజీవి గారు 36 సం॥లు సర్వీసును దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు (31-1-2023) ఉద్యోగవిరమణ పొందుచున్న సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యములతో ఆనందముగా వర్ధిల్లాలని కోరుకుంటూ...

శ్రీమతి & శ్రీ తిరుకోటి చిరంజీవి-ఈశ్వరి దంపతులు

Dy. Manager, DNW Dept

Emp.No. 104873, Visakhapatnam Steel Plant.

DOJ : 05-03-1987, DOR : 31-01-2023

మిత్రులు, కుటుంబసభ్యులు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ పంచదార్ల ఉగ్రం - లక్ష్మి గారు

Steel TNTUC President, State Organising Secretary, General Foreman, ES&F Foundary Dept., Visakhapatnam Steel Plant. Cell: 9346436204

గత 41 సం॥లుగా విధి నిర్వహణలో విశిష్టమైన సేవలందించి, అధికారుల, సహోద్యోగుల మన్ననలు పొంది, నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా మీ భావిజీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఆనందంగా గడవాలని కోరుకుంటూ...

శ్రీమతి & శ్రీ పంచదార్ల జ్ఞానేంద్రయాదవ్ - రమాదేవి

మనుమడు: ఉషాంక్, మనుమరాలు: యోక్షిత

మీడియాతో మాట్లాడుతున్న గంగారావు

ముడసర్లోవ, పూర్ణామార్కెట్‌ను ప్రైవేటుపరం చేయడం దారుణం

- సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు

వార్త 2లో..

నేటి నుంచి ఎయులో సౌత్‌జోన్ విసిల సదస్సు

వార్త మెయిన్‌లో..

ఉక్కు సంకల్పం.. ఉప్పెనలా జనం

- మోడీ దిగొచ్చే వరకూ ఉద్యమం : స్పష్టం చేసిన నేతలు
- 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' నినాదంతో మార్మోగిన విశాఖ
- ప్రజా గర్జన సభకు పోటెత్తిన ప్రజానీకం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఉక్కునగరం

విశాఖలో 'ఉక్కు' నినాదం మార్మోగింది. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానంపై 'ఉక్కు' ప్రజా గర్జన సభలో ప్రజలు, కార్మికులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'సేవ్ వైజాగ్ స్టీల్' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా గర్జించారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు.. ప్రాణాలు అర్పించైనా ప్లాంట్‌ను నిలబెట్టుకుంటాం. ప్రభుత్వాలు మారకుంటే ఎంతటి పోరాటానికైనా తెగిస్తాం' - అంటూ పెద్ద పెట్టున నినదించారు. 'ఎవ్వడురా అమ్మేది..ఎవ్వడురా కొనేది' అనే ఒకే అజెండాతో రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన సోమవారం సాయంత్రం ఉక్కు నగరంలోని త్రిష్టా గ్రౌండ్స్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు ప్రజానీకం ఉప్పెనలా కదిలి వచ్చారు. 'స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేది లేదు' అని మోడీ ప్రకటించే వరకూ, కేంద్రంలో ఆ మార్పు వచ్చే వరకూ పోరాడుతామంటూ కార్మికవర్గం, నిర్వాసిత జనం ప్రతినబూనారు. కార్మిక పోరాటం ముందు ఎంతటి నిరంకుశ పాలకుడైనా దిగదుడుపేనంటూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ సిహెచ్.నరసింగరావు పిలుపునివ్వడంతో కార్మికులు చప్పట్లతో సభలో కేరింతలు కొట్టారు. స్టీల్‌ప్లాంట్ కోసం భూములిచ్చిన నిర్వాసితులందరికీ ఉద్యోగాలిచ్చే వరకూ కార్మిక, నిర్వాసితులు పోరాడుతూనే ఉంటారన్న తీర్మానాన్ని సభా వేదిక ద్వారా చేశారు. స్టీల్‌ప్లాంట్ స్థాపన కోసం జరిగిన ఉద్యమంలోనూ, నేడు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటంలోనూ కమ్యూనిస్టులే కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారన్నారు. దేశంలోనే ఉక్కు ఉద్యమం అత్యంత ఆదర్శప్రాయమైనదని నరసింగరావు ఉద్ఘాటించారు.

ఈ సభలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు వైవి.సుబ్బారెడ్డి, మాజీ సిబిఐ జెడి వివి.లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు సహా పలు పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కో - కన్వీనర్ జె.అయోధ్యరాం సహా 13 రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఉక్కు పోరాటానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. బిజెపియేతర ఎంపీలంతా ఉక్కుపై పార్లమెంట్‌ను స్తంభింపజేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఐక్యంగా పోరాడితే మోడీ దిగిరాకతప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం తమ పార్టీ ఎంపీలు రాజీనామాలకు సైతం సిద్ధంగా ఉన్నారని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రధానితో, కేంద్ర మంత్రులతో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై పలుమార్లు చర్చించినట్లు వెల్లడించారు. సొంత గనులు కేటాయించాలని, రుణాలు మంజూరు చేయాలని, స్టీల్‌ప్లాంట్‌లో కొంత షేర్ ఈక్విటీగా మార్చాలని ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ పరిశ్రమ ఆంధ్రుల మనోభావాలకు చెందిన పరిశ్రమ అని తెలిపామని వెల్లడించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చిత్తశుద్ధితో ఉన్నామని స్పష్టం చేశారు. సిబిఐ మాజీ జెడి వివి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉక్కుపై రాష్ట్ర ప్రజలంతా కలిపి కేంద్రాన్ని ప్రశ్నించాలని అన్నారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోరాట కమిటీ ఇచ్చిన అన్ని పిలుపులకూ వైసిపి అండగా ఉంటుందన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ కార్మిక సంఘాలన్నీ ఒకే వేదికపైకి వచ్చినట్లు రాజకీయ పార్టీలన్నీ స్టీల్‌ప్లాంట్ అంశంపై ఒకటిగా నిలబడి పోరాడాలని తెలిపారు. లీడర్ పత్రిక సంపాదకులు వివి.రమణమూర్తి మాట్లాడుతూ ఉక్కు నిర్వాసితులకు భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కొణతాల రామకష్ణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు లేని రాజధాని ఎవ్వరికీ అక్కర్లేదని అన్నారు.

ఎక్కడ చూసినా జనం

సభా వేదికపై ప్రజానాట్యమండలి గాయకులు ఆలపించిన పాటలు చైతన్యం నింపాయి. మహిళల కోలాటం ఉత్సాహం నింపింది. మైదానం నలువైపులా జన ప్రవాహం పెరగడంతో పోలీసులు వారిని అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ జెండాలతో మైదాన ప్రాంగణమంతా నిండిపోయింది. కుర్చీలు సరిపోక అధిక శాతం మంది నిలబడే ప్రసంగాలు విన్నారు. పార్కింగ్ స్థలాలన్నీ వాహనాలతో నిండిపోయాయి.

ముడసర్లోవ, పూర్ణామార్కెట్‌ను ప్రైవేటుపరం చేయడం దారుణం

- 283 ఎకరాల భూమిని కాజేసేందుకు వైసిపి పెద్దల కుట్ర
- జి - 20 సమ్మిట్ల పేరిట రూ.100 కోట్లు దుర్వినియోగం
- ప్రజలకు నష్టం చేసేలా వైసిపి పాలకవర్గం నిర్ణయాలు
- మీడియా సమావేశంలో జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ముడసర్లోవ, పూర్ణా మార్కెట్‌లను పిపిపి పేర ప్రయివేటుకు అమ్మేయడానికి జివిఎంసిలోని వైసిపి పాలకవర్గం సిద్ధమైందని, ఇది దారుణమైన చర్యని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. జివిఎంసి కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 1న జరుగనుందని, దీనిలో చాలా ప్రమాదకరమైన అజెండాలను వైసిపి పాలకవర్గం ప్రతిపాదించిందని తెలిపారు. సోమవారం ఉదయం మద్దిలపాలెంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పిపిపి పేర ముడసర్లోవ పార్కును, పూర్ణామార్కెట్‌ను తమ అనుయాయులకు ధారాదత్తం చేయడానికి కుట్ర పన్నారన్నారు. అలాగే జి - 20 దేశాల సమ్మిట్, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుపేర జివిఎంసి ప్రజా సొమ్ము దుర్వినియోగానికి పాల్పడుతోందన్నారు. ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ముడసర్లోవ, పూర్ణామార్కెట్లను ప్రైవేటువారికి కట్టబెట్టాలనే ప్రతిపాదనలను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే చెత్తపై యూజర్ ఛార్జీలను రద్దు చేసి జివిఎంసి బడ్జెట్ నుంచే క్లాప్ వాహనాలకు అద్దెలు చెల్లించాలని కోరారు. ముడసర్లోవ పార్కుతో సహా మొత్తం 283 ఎకరాల భూమిని వైసిపి అధినాయకులు కాజేయటానికి కుట్రపన్నారని, దీనికి పిపిపి అనే ముద్దుపేరు తగిలించారని తెలిపారు. రూ.5 వేల కోట్లు విలువ కలిగిన భూమిని చాలా కాలం నుంచి వైసిపి నేత విజయసాయిరెడ్డి తన అనుయాయులకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మొదట ముడసర్లోవలోనే రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసి స్కెచ్ గీసినట్టు తెలిపారు. ఆ తరువాత పార్కు ఆధునీకరణ పేరిట రూ.50 కోట్లు ప్రతిపాదనలను జివిఎంసి ముందు పెట్టారన్నారు. ఇటీవల 15 కోట్లతో 283 ఎకరాల భూమి చుట్టూ గోడ కట్టడానికి జివిఎంసి నిధులను మేయర్‌పై వత్తిడి తెచ్చి కేటాయించేటట్లు చేశారన్నారు. ఇప్పుడు అసలు కుట్ర బయటపడిందన్నారు. మొత్తం దీని వెనుక ఉన్న సూత్రధారి, పాత్రధారి ఎంపీ విజయసాయిరెడ్డేనని భావిస్తున్నామన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం 283 ఎకరాల భూమిని కాజేసే చర్యలను ఆయన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ నడిబొడ్డులో ఉన్న పూర్ణామార్కెట్ స్థలాన్ని పూర్తిగా 50 ఏళ్లకుపైగా ప్రైవేట్ వారికి ఇవ్వాలని అజెండాలో పెట్టారన్నారు. ఇది పెద్ద లూఠీ అని, ప్రజల మార్కెట్లను కూడా వైసిపి వదలకుండా దోచుకోవడానికి సిద్ధమైందని అన్నారు. 120 కోట్లు పెట్టుబడితో ప్రాజెక్టు చేపడతారనే ప్రతిపాదనలు మొత్తం బోగస్ అని గంగారావు తెలిపారు. జి-20 దేశాల సమ్మిట్, గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సదస్సు మార్చిలో విశాఖలో జరుగుతున్నాయనే కారణం చూపి సుమారు వంద కోట్ల జివిఎంసి ఆదాయం దుర్వినియోగానికి అజెండాలు ప్రతిపాదన చేశారన్నారు. ప్రధాన రహదారులు, బిఆర్‌టిఎస్ రోడ్లు, బీచ్ రోడ్లు, ఫుట్‌పాత్ ఆధునికీకరణ, సుందరీకరణ పేర ఈ నిధులను వినియోగించబోతున్నారని అన్నారు. రంగుల కోసమే రూ.10 కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నారన్నారు. 100 శాతంపైగా ఎక్కువ అంచనాలు వేసి 50 కోట్లుకుపైగా అవినీతికి పాల్పడటానికి కుట్ర చేస్తున్నారన్నారు.

మహారాజ శ్రీ శ్రీకాకుళం 3వ అదనపు జిల్లా జడ్జి కమ్ ఫ్యామిలీ కోర్టు శ్రీకాకుళం.
I.A 228/2022 O.S 43/2019

Between: **కారి కామమ్మ**
--వగైరాలు పిటిషనర్లు/వాదులు
And: **గనగళ్ల రాములు**
--వగైరాలు రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To,
R5, **విఘ్నేష గజపతిరాజు** S/o పెద్దిరాజు ద్వారకా నగర్, 3వ లైన్, ఫ్లాట్ నెంబర్ 202, అక్కయ్య పాలెం, విశాఖపట్నం.

పై నెంబర్ దావాలో వాదులు మిమ్ములను పార్టీగా చేర్చమని కోరుచూ పై నెంబర్ పిటిషన్ దాఖలు చేయగా సదరి పిటిషన్ మీ హాజరు నిమిత్తం **తే 20-02-2023 దీన వాయిదా** అయి ఉన్నది. అందు విషయమై మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తేదీ **20-02-2023 ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు ఎదుట హాజరై మనవి చేసుకునవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పాడి శీతన్నాయుడు
వాదుల తరపు న్యాయవాది,
శ్రీకాకుళం.
ఫోన్: 8332967399

గూడూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 288 / 2021
O.S.No. 20 / 2011

వెదనపర్తి సుధాకర్ రెడ్డి - పిటిషనర్ / వాది
Vs
1. వెదనపర్తి శ్రీనివాసులు రెడ్డి
మరియు వగైరాలు - రెస్పాండెంట్లు/ప్రతివాదులు

నోటీసు

R4: **ఆత్మకూరి శశికళ, భర్త నరసింహ దాస్,** డోర్ నెం. 10-28/2/71, ప్లాట్ నెంబరు.612, MVV & MKS రాయల్ గార్డెన్స్, వాల్‌టేర్ వార్డ్, రామ్‌నగర్, విశాఖపట్నం.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ మిమ్మలను పార్టీగా చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-02-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి. బాలప్రదీప్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.ఎం.,
పిటిషనర్ తరపు న్యాయవాది, గూడూరు.

కాలుష్య నియంత్రణకు సహకరించండి

- మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి వారంలో ఒక రోజు కాలుష్య నియంత్రణకు అందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారంలానే తన క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి వచ్చారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి ఆయన వర్థంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్పందనతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించి తిరిగి బస్సులో తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో విపరీతంగా కాలుష్యం పెరిగిపోతోందని, కాలుష్య నియంత్రణ కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యా సంస్థల యాజమాన్యం వారి పరిధిలో ఉన్న ఉద్యోగులకు వారంలో ఒక్క రోజైనా ప్రజా రవాణాను ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని, అలాగే ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల సభ్యులు కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్ స్పందనకు 30 ఫిర్యాదులు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సోమవారం కమిషనరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు డిసిపి (క్రైమ్) జి.నాగన్న ఉన్నారు. వారికి 30 ఫిర్యాదులు అందాయి. బాధితులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎడిసిపిలు రాజు, డి.గంగాధర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఇన్నోవా క్రిస్టా అమ్మకాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తమ నూతన ఇన్నోవా క్రిస్టా కోసం విశాఖ నగరంలో బుకింగ్స్‌ను ప్రారంభించింది. 2005లో ఇన్నోవాను పరిచయం చేసిన నాటి నుంచి ఈ వాహనం భారతీయ మార్కెట్‌లో సౌకర్యం, భద్రత, విశ్వసనీయత, విలాసం, శక్తిపరంగా ప్రశంసలను పొందిందని టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ సోమవారం తెలిపారు. నూతన ఇన్నోవా క్రిస్టా ఇప్పుడు వృద్ధి చేయబడిన ఫ్రంట్ ఫాసియాతో వస్తోందన్నారు. ప్రయోజనాలను, అధునాత ఫీచర్లను వివరించారు.

బయోగ్రఫీ ఆఫ్ కెఎస్.వ్యాస్ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సోమవారం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో బయోగ్రఫీ ఆఫ్ కెఎస్.వ్యాస్ ఐపిఎస్ పుస్తకాన్ని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆవిష్కరించారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్‌పి కరణం సత్యనారాయణ ఈ పుస్తకాన్ని రాశారు. రచయితను ఈ సందర్భంగా సిపి అభినందించారు. వ్యాస్‌ను ఆదర్శంగా తీసుకుని సిబ్బంది పనిచేయాలన్నారు.

పాలకపక్ష కుట్రలను అడ్డుకుంటాం : టిడిపి

కలెక్టరేట్ : పూర్ణా మార్కెట్, ముడసర్లోవ పార్క్ స్థలాలు వైసిపి నాయకులపరం కాకుండా అడ్డుకొని తీరుతామని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఆ పార్టీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టిడిపి కార్పొరేటర్లతో పార్టీ కార్యాలయంలో సోమవారం వారు సమావేశమయ్యారు. బుధవారం జరగనున్న జివిఎంసి కౌన్సిల్ సమావేశం అజెండాపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల కోట్ల విలువైన ఆస్తులను వైసిపి నాయకులకు ధారాదత్తం చేసే విధంగా జివిఎంసి పాలకవర్గం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంటా అప్పలకొండ, నూకరాజు, మద్దిల రామలక్ష్మి, రాజశేఖర్, గొలగాని మంగవేణి, ముక్కా శ్రావణి, గొలగాని వీరారావు, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, రౌతు శ్రీనివాస్, దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో కెజిబివి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఇటీవల జరిగిన జాతీయ స్థాయి టెన్నిస్, క్రికెట్, చీరాలలో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీల్లో స్థానిక కెజిబివి విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ గంగాకుమారి తెలిపారు. ఆయా పోటీల్లో తృతీయ స్థానం దక్కిందని పేర్కొన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు ఎస్‌ఐ చిరంజీవి సోమవారం స్థానికంగా అవగాహన కల్పించారు. మద్యం తాగి ఆటో నడపరాదని, అతి వేగం ప్రమాదకరమని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, పార్కింగ్ స్థలంలో మాత్రమే ఆటోలు నిలపాలని సూచించారు.

పోలీస్ శాఖకు ఆర్మ్‌డ్ రిజర్వ్ వెన్నెముక

ప్రజాశక్తి - ఆరిలోవ : పోలీస్ శాఖకు ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం వెన్నెముక వంటిదని ఆర్మ్‌డ్ రిజర్వ్ అదనపు ఎస్‌పిలు బి.విజయభాస్కర్, వి.సత్తిరాజు అన్నారు. కైలాసగిరి ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ శిక్షణలో సిబ్బంది అంకిత భావం, ఏకాగ్రతతో నేర్చుకోవడం ద్వారా విధులలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. శాంతి భద్రత సవాళ్ళను ఎదుర్కొనే క్రమంలో బందోబస్తు, నిరసనలు, ఘెరావ్, రాస్తారోకోలు, అక్రమ సమావేశం చెదరగొట్టడంలో మాబ్ ఆపరేషన్ నిర్వహించడంలో రిజర్వ్ పోలీసులు తమ పనితీరును మెరుగు పరచుకునేందుకు 15 రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ఇన్‌స్పెక్టర్లు రామకృష్ణారావు, అరవింద్ కిషోర్, వెంకటరావు, సతీష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ ప్రారంభంలో మాట్లాడుతున్న ఎఆర్ అదనపు ఎస్‌పిలు విజయభాస్కర్, వి.సత్తిరాజు

దంత వైద్య విద్యార్థులకు అవగాహన

జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ వరుణ్ కుంటే

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాలలో దవడ ఎముక జాయింట్‌కు సంబంధించి వచ్చే ఇబ్బందులు (టిఎంజె)పై దంత వైద్య విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ దంత సంబంధిత వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆధునిక పద్ధతిలో వైద్యం అందించే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వరుణ్ కుంటే ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభించారు. అనిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ సెక్రెటరీ డిజె.భరత్‌రెడ్డి, సిఇఒ, నిరంజన్‌కుమార్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, దంత వైద్య విభాగ అధిపతులు డాక్టర్ బదరీ రామకృష్ణ, డాక్టర్ ఆర్.ప్రకాష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 250 మంది వివిధ దంత వైద్య కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య కమిటీ సభ్యుల సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎండిఒ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జీవ వైవిధ్య కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా జీవ వైవిధ్య కమిటీ సమన్వయకర్త జానకీరావు, గ్రామ వికాస సమితి అధ్యక్షులు జివిఎన్ తిరుపతయ్య మాట్లాడుతూ, జీవ వైవిధ్య కమిటీల ప్రాధాన్యతను, విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్య నారాయణరాజు, వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పడు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎండిఒ పి.వెంకటరమణ పాల్గొన్నారు.

జీవ వైవిధ్య కమిటీ సభ్యులతో ఎంపిపి, జెడ్‌పిటిసి సభ్యులు, సర్పంచులు

దేవస్థానం భూముల్లో ....

నివాసితుల సమస్యలపై వినతి


జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

ప్రజాశక్తి - ఆరిలోవ : సింహాచలం దేవస్థానం సర్వే నెంబరు 275 భూముల్లో నివాసం ఉండే నిరుపేదలకు మౌలిక వసతులు కల్పించాలని, తాటాకుల ఇళ్ల స్థానంలో రేకుల షెడ్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యాన టిడిపి నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందనలో జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్‌కు వినతిపత్రం అందజేశారు. గత డిఆర్‌సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలుచేయాలని కోరారు. టిడిపి నాయకులు బుడుమూరు గోవింద, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలారావు, బాదరు బాలరాజు, గాడి సత్యం, దువ్వి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పందుల నిర్మూలన

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి, పోలీస్ అధికారులు బృందాలుగా ఏర్పడి మధురవాడ పరిధిలో పందుల నిర్మూలన చర్యలు చేపట్టారు. ఆర్మ్‌డ్ ఫోర్స్ రిజర్వ్ ప్రొటెక్షన్ పోలీసులు 30 మంది, పిఎం.పాలెం పోలీసులు 20 మంది సహకారంతో 8 టీమ్‌లు పాల్గొని 410 పందులను పట్టుకున్నారు. 252 పందులను కాల్చి చంపారు. చిన్న పందులను దూర ప్రాంతాలకు తరలిస్తామని అధికారులు తెలిపారు. కాల్చి చంపిన పందులను కాపులుప్పాడ డంపింగ్ యార్డులో పాతిపెట్టామని చెప్పారు. మార్చి 28, 29 తేదీలలో విశాఖలో జరిగే జి -20 ఇన్వెస్టర్ మెంట్ సమ్మిట్ నేపథ్యంలో విశాఖలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో నగరంలో పందులపై ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టామని తెలిపారు. పందులతో అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో నివారణ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఇదివరకే పందుల పెంపకం దారులకు హెచ్చరికలు జారీ చేసినా వారు స్పందించకపోవడంతో నివారణ చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఒ శాస్త్రి, జోన్-2 కమిషనర్ కె కనకమహలక్ష్మి, ఎఎంహెచ్ఒ కిషోర్, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

నట శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన దీనదయాల్‌పురంలోని ప్రభుత్వ బాలుర గృహంలో సోమవారం నట శిక్షణ శిబిరాన్ని హాస్టల్ పర్యవేక్షణాధికారి కె.వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు నటన సహకరిస్తుందన్నారు. ఆత్మీయ అతిథి, సీనియర్ జర్నలిస్ట్ నాగబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ, నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ బాలల కోసం పనిచేస్తుందని చెప్పారు. ఈ శిక్షణా శిబిరం బాలల భవిష్యత్తుకు చక్కటి మార్గం చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గృహం డిప్యూటీ సూపరింటెండెంట్ పి.రమణ, నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంతపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హైస్కూల్‌లో 2021-22 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు సోమవారం రూ.500 చొప్పున నగదు బహుమతి ప్రదానం చేశారు. సోషల్, గణితంలో ప్రతిభ కనబరిచిన వారికి ఎస్.చిన్నంనాయుడు, సత్యలక్ష్మి ప్రోత్సాహకంగా నగదు బహుమతి అందజేశారు. బి.వరహారావు జ్ఞాపకార్థం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఏదైనా కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ రెండేళ్ల చదువుకు అవసరమైన ఆర్థిక సాయం చేస్తామని బలరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జివి.రమణ, హెచ్ఎం ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనందపురం వీఆర్ఒగా అప్పలరాజు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం పంచాయతీ వీఆర్ఒగా పలికెల అప్పలరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ పంచాయతీలోని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీ ప్రజలకు రెవిన్యూ పనుల విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందక లక్ష్మి, సింగం చిన్న రామారావు, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-పెందుర్తి : వరకట్న వేధింపులు తాళలేక వివాహిత పెందుర్తి పరిధి దువ్వపాలెం శివారు అపార్ట్‌మెంట్‌లో హనుమంతు సౌజన్య (26) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తల్లిదండ్రులు ఫిర్యాదు, పోలీసుల కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లా టెక్కలి ప్రాంతానికి చెందిన గిరిప్రసాద్‌తో సౌజన్యకు గత సంవత్సరం మే 11న తిరుపతిలో వివాహం జరిగింది. గిరిప్రసాద్ ఎస్ఎస్ డెంటల్ క్లినిక్‌లో పనిచేసేవాడు. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లాకు చెందిన సౌజన్య తండ్రి విష్ణు పెళ్లి కట్నం కింద గిరిప్రసాద్‌కు రూ.6 లక్షల నగదు, 13 తులాల బంగారం ఇచ్చారు. ఇటీవల స్వంతంగా క్లినిక్ పెట్టాలని ఉద్దేశంతో గిరిప్రసాద్ ప్రతిరోజూ సౌజన్యను వరకట్నం పేరుతో వేధించేవాడు. సౌజన్య అమెజాన్ ప్రొడక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆమె పేరు మీద పర్సనల్ లోన్ రూ.5 లక్షలు, పిఎఫ్ డబ్బులు భర్త, అత్తమామలు వాడుకున్నారు. ఇంకా అదనంగా డబ్బులు తేవాలని వేధిస్తుండటంతో తల్లిదండ్రులకు చెప్పలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని సౌజన్య ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న సౌజన్య తల్లిదండ్రులు అల్లుడు గిరి ప్రసాద్‌పై పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు గిరిప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. వెస్ట్ జోన్ ఎసిపి అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యాన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పట్టుబడ్డ గంజాయితో నిందితుడు

130 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తిలో 130 కిలోల గంజాయిని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పాడేరు నుంచి ఫేక్ నెంబర్‌తో ఉన్న కారులో 130 కిలోల గంజాయిని కేరళకు తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది పెందుర్తిలో మాటువేసి పట్టుకున్నారు. కేరళకు చెందిన శశి కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. గంజాయితోపాటు కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పెందుర్తి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.

తీరంలో 'దిల్ వాలా' సినిమా షూటింగ్

ప్రజాశక్తి -మధురవాడ : భీమిలి బీచ్ రోడ్, ఎండాడ, రుషికొండ ప్రాంతాల్లో సోమవారం సినిమా షూటింగ్ సందడి నెలకొంది. దర్శకుడు వీరభద్రం చౌదరి తెరకెక్కిస్తున్న దిల్ వాలా సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. హీరో నరేష్ అగస్త్య, హీరోయిన్ శ్వేత నటిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటులు రాజేంద్రప్రసాద్, లహరి, ఆలీ రాజా, అవినాష్ నటిస్తున్నారు. నభిషేక్, నరసింహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు అనూప్ సంగీతం అందిస్తున్నారు. మరో వారం రోజులు పాటు విశాఖ పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు వీరభద్రం చౌదరి తెలిపారు.

సన్నివేశాలను చిత్రీకరిస్తున్న చిత్ర యూనిట్

24న న్యాయవాద సంఘ ఎన్నికలు

ప్రజాశక్తి-లీగల్ విలేకరి : విశాఖపట్నం న్యాయవాదుల సంఘానికి ఫిబ్రవరి 24న ఎన్నికలు నిర్వహించేందుకు ఎట్టకేలకు నిర్ణయించారు. ప్రస్తుత కార్యవర్గ కాలం 2022 నవంబర్ 14తో పూర్తయింది. అయినా నేటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ బాడీ తాత్సారం చేస్తోంది. దీనిపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కల్పించుకొని ఫిబ్రవరి 24న ఎన్నికలు నిర్వహించాలని షెడ్యూల్ విడుదలచేసింది. దీనిపై న్యాయవాదుల గ్రంథాలయంలో అధ్యక్షులు వైద్యుల రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎల్లపు వేణుగోపాల్ ఆధ్వర్యాన సోమవారం న్యాయవాదుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వక్తలంతా ముక్తకంఠంతో ఫిబ్రవరి 24న ఎన్నికలు జరిపించాలని కోరారు. కొంతమంది విభేదించినప్పటికీ మెజార్టీ సభ్యులు ఎన్నికకు మొగ్గు చూపటంతో ఫిబ్రవరి 24న ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని అధ్యక్షులు వై.రవీంద్రబాబు సభాముఖంగా ప్రకటించారు. ఈ ఎన్నికలకు రెండు, మూడు నెలల నుంచి పలువురు ప్రచారం చేపట్టారు. సర్వసభ్య తీర్మానంతో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారం ప్రారంభించారు.

వికలాంగునికి సంక్షేమ కరపత్రాన్ని అందిస్తున్న కెకె.రాజు

50వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 50వ వార్డు పరిధి ఉడాకాలనీ, తెన్నేటినగర్, మురళీనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

ప్రజాశక్తి -కంచరపాలెం : సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. జివిఎంసి 50వ వార్డు పరిధి మసీద్ వీధిలో బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యాన సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరూ విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు, ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులు వ్యక్తులకు ధారాదత్తం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని ఆర్‌వి.పురంలో ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం అవుతున్నాయని మాజీ కౌన్సిలర్, టిడిపి విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పెట్ల సురేష్ సోమవారం కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. బ్రిటీష్ కాలం నాటి నుంచి ఉన్న చెరువులను జిరాయితీ భూములుగా మార్చి కొంతమంది వ్యక్తుల పేరిట రెవెన్యూ అధికారులు మార్చారని వివరించారు. చెరువులు సాగు భూములుగా మారి అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్‌వి.పురంలో సర్వేనెంబర్ 73/2లో ఉన్న యాతవాని చెరువు గర్భంలో 7.76 ఎకరాలను ప్రైవేట్ వ్యక్తులకు ఆన్‌లైన్లక మార్చేశారని పేర్కొన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో వెలుగులోకి రాని ఘటనలు ఉన్నాయని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు. నేరెళ్లవలస, తునివలస, రెడ్డిపల్లి, చెన్నాపురం గ్రామాల్లో కూడా ఇటువంటి అక్రమాలు జరిగాయని, తక్షణమే విచారణ జరపాలని కోరారు. ఒక గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఒక వ్యక్తికి సొంత గృహంగా మార్పు జరిగిందని, దీనిపై కూడా విచారణ జరపాలని కోరారు.

బాపూజీకి ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జె జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుద్దేపు శ్రీనివాసరావు, జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్పరాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, ఇమంది శ్రీనివాసరావు, కుప్ప రాము, ఉపాధ్యాయులు కె.రామకృష్ణ పట్నాయక్, రమణ, అజీవ్, నిర్మల కుమారి, చంద్రమతి దేవి, భవాని, రజియా బేగం, మున్నా బేగం, మహేష్, శివాజీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

మధురవాడ : పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన స్వతంత్రనగర్‌లోని పాకల కాలనీలో గాంధీ విగ్రహానికి సంఘం అధ్యక్షులు నాగోతి ప్రకాష్ ఆధ్వర్యాన, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గాంధీ విగ్రహానికి వంటాకుల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. లెప్రసీ దినోత్సవం సందర్భంగా మధురవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పౌర సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ దీపిక, మహాలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లపు పాపారావు, సుందర్‌రావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, నూకవరపు బాబ్జి, శెట్టిపల్లి జగన్మోహన్‌రావు, తోట అప్పారావు, కాకి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : వైసిపి ఆధ్వర్యాన స్థానిక బీచ్ రోడ్డులో గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మూడో వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు, ఆ పార్టీ నాయకులు వాసుపల్లి కొండబాబు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, చెల్లూరి గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు

జివిఎంసి పివిఎం హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం తిరుమల శ్రీదేవి, ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు, గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు పాల్గొన్నారు

పద్మనాభం : పద్మనాభం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గాంధీ వర్ధంతిని ఎంపిపి రాంబాబు ఆధ్వర్యాన నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ తదితరులు

గాంధీని మరిచిన నాయకులు

సింహాచలం: జివిఎంసి 98వ వార్డులో స్థానిక అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు గాంధీ వర్ధంతిని మరిచారు. ప్రతి ఏటా పోటాపోటీగా పూలమాలలు వేసి నివాళులర్పించేవారు. కానీ ఈ ఏడాది వైసిపి, తెలుగుదేశం, జనసేన నాయకులెవరూ గాంధీ విగ్రహం వైపు కన్నెత్తి చూడలేదు. దీంతో స్థానికంగా ఉన్న వరంబాబు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని అందరూ సత్యమార్గంలో అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్ జివిఎంసి ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎస్ఇలు వై.కృష్ణారావు, వేణుగోపాలరావు, శ్యాంసన్‌రాజు, కెవిఎన్ రవి, గోవిందరావు, ఎగ్జామినేర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, పట్టణ సిఐఒ సురేష్, జెడి(అమత్) డి.విజయభారతి, ఎఫ్‌వి ఎఒ మల్లికాంబ, డిడి(హార్టికల్చర్) యం. దామోదర్ రావు, డిపిఒ చంద్రిక పాల్గొన్నారు.

మద్దిలపాలెంలోని వైసిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఎ.రెహమాన్, నాయకులు బి.కాంతారావు, సుజాత, సత్యనారాయణ, రవిరెడ్డి, కొండా రాజీవ్‌గాంధీ, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో...

కలెక్టరేట్ : గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని మహాత్ముని విగ్రహానికి జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, డిఆర్ఒ శ్రీనివాసమూర్తి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు , కలెక్టరేటులోని అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇస్కఫ్ ఆధ్వర్యంలో జివిఎంసి వద్ద గాంధీ విగ్రహానికి నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు చలసాని రాఘవేంద్రరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు టిఎస్ సుకుమారన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సభ్యులు కె. సత్యాంజనేయ, క్షేత్రపాల్, ఎస్‌కె.రెహమాన్, కార్తునిస్తు హరి, దేవుడమ్మ పాల్గొన్నారు.

జిల్లా టిడిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి, జివిఎంసి టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జివిఎంసి వద్ద గాంధీ విగ్రహానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దండి శ్యామ్,అన్నెపు సూరి, జెసిబి శ్రీను, మైలవరపు సురేష్,గొంతెన శ్రీను పాల్గొన్నారు.

వాసవి క్లబ్ వాల్తేర్ కపుల్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కందుల వెంకటరాజకుమార్, మాజీ అధ్యక్షుడు దుర్గా నూకేశ్వరరావు, తమ్మన అమర్నాథ్ తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కార్మిక హక్కులకు తిరుకోటి కృషి

నేడు ఉద్యోగ విరమణ

తిరుకోటి చిరంజీవి దంపతులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ ఉద్యోగిగా, సిఐటియు నాయకునిగా, కళాకారునిగా, కార్మిక హక్కుల పరిరక్షణకు, దళిత వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తూ వచ్చిన తిరుకోటి చిరంజీవి మంగళవారం ఉద్యోగ విరమణ చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఎదురులంక గ్రామంలో తిరుకోటి శేషయ్య, మహాలక్ష్మి దంపతులకు 1963 జనవరి 15న జన్మించారు. మొత్తం నలుగురు సంతానంలో నాల్గవవారు. తల్లిదండ్రులు వ్యవసాయ కార్మికులు. ఎదురులంక గ్రామంలో ఐదో తరగతి వరకు, జి.వేమవరంలో పదో తరగతి వరకు చదువుకున్నారు. కాకినాడలో ప్రభుత్వ ఐటిఐలో చదివారు. 1984 నుంచి 86 వరకు అప్రెంటిస్ చేశారు. 1987లో జూనియర్ ట్రైనీగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో చేరారు. 1988లో టెక్నీషియన్‌గా, ఒడిశాలోని రూర్కెలా స్టీల్‌ప్లాంట్‌లో ఇన్‌ప్లాంట్ ట్రైనీగా పనిచేశారు. వివిధ హోదాలలో పనిచేసి 2012లో జూనియర్ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. జూనియర్ ఆఫీసర్లకు పే అనామలీస్ సాధించడంలో కమిటీతో పాటు విశేష కృషి చేశారు.

1990లో సిఐటియులో చేరారు. సిపిఎం స్టీల్ డివిజన్ కమిటీలో పనిచేశారు. 2011 వరకు డిఎన్‌డబ్ల్యు విభాగ సెక్రటరీగా, 2008 నుంచి 2012 వరకు గుర్తింపు సంఘం ఆఫీస్ బ్యారర్ పనిచేశారు. 2008 నుంచి 2013 వరకు సిడబ్ల్యుసి-1 సెక్రటరీగా పని చేశారు. 2018 నుంచి 2022 వరకు వర్కింగ్ కమిటీలో సీనియర్ ఉపాధ్యక్షునిగా, 2022లో స్టీల్ క్లబ్‌లో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఈసీ మెంబర్‌గా కొనసాగుతున్నారు. సిడబ్ల్యుసి-1కి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాక్షేత్రంగా నామకరణం చేయించడంలో కీలక పాత్ర పోషించారు. ఎస్సీ, ఎస్టీ గుర్తింపు సంఘానికి ఉపాధ్యక్షునిగా ఎన్నికై వారి అభివృద్ధికి కృషి చేశారు. 2022 అంబేద్కర్ మెమోరియల్ సొసైటీకి ఈసీ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

1998 నుంచి కెవిపిఎస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలలో ముఖ్యంగా జస్టిస్ పున్నయ్య కమిటీ ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమాల్లో కీలకంగా వ్యవహరించారు. కెవిపిఎస్ స్టీల్ డివిజన్ కార్యదర్శిగా, విశాఖ నగర కమిటీ అధ్యక్షునిగా, జిల్లా కమిటీ సెక్రటరీగా, రాష్ట్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నారు.

1992లో గొల్లపల్లి ఈశ్వరిని వివాహం చేసుకున్నారు. వీరికి కుమార్తె మౌనిక, కుమారుడు సందీప్ ఉన్నారు. మౌనిక పిహెచ్‌డి చేస్తున్నారు. సందీప్ ఎంబిఎ చేసి ప్రస్తుతం బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన స్థాపించిన రిపబ్లిక్ పార్టీ కార్యక్రమాల్లో విద్యార్థి దశలో పాల్గొన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేశారు. 1992 నుంచి చైతన్య కళా స్రవంతి లోను, ప్రజానాట్యమండలిలోనూ స్టేజ్ ఆర్టిస్టుగా అనుభవం ఉంది. వివిధ పోటీలలో భాగంగా దేశవ్యాప్తంగా పలు ప్రదర్శనలు ఇచ్చారు. రాష్ట్రంలో సుమారు 70 ప్రదర్శనలు ఇచ్చారు. జిల్లాలో గ్రామ బహిష్కరణకు గురైన బాధితులకు అండగా ఉండటంతో పాటు వారికి ఆర్థికంగా, సామాజికంగా ధైర్యాన్ని చెప్పి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తరపున మనోబలాన్ని అందించారు.

విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్
- మాతా నవజాత శిశుసంరక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర ప్రభుత్వం వైద్య, విద్య రంగాలకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో రూ.92 లక్షలతో నిర్మించిన మాతా నవజాత శిశుసంరక్షణ కేంద్రాన్ని, రూ.30 లక్షలతో నిర్మించిన హైడెన్సిటీ వార్డును పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి.సత్యవతితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే రూ.26 వేల పోస్టులు భర్తీ అయ్యాయని, అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో 90 శాతం పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో రూ.4 కోట్లతో బర్న్స్ వార్డు ఏర్పాటు చేసేందుకు లారస్ సంస్థ ముందుకొచ్చినట్లు చెప్పారు. ఈ వార్డులో ప్రభుత్వ సిబ్బందిని నియమించే వరకు లారస్ సంస్థ తమ సిబ్బందితో కార్యకలాపాలు కొనసాగిస్తుందన్నారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ జాతీయస్థాయి సాంకేతికతతో కూడిన వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్యులను అనకాపల్లి ఆసుపత్రిలో నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులుగా నియమితులైన డాక్టర్ రామ్మూర్తి, పి.మురళి, రత్నకుమారి, మున్నూరు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెసి కల్పనా కుమారి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ హేమంత్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బివి సత్యవతి, కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ పలక యశోద రవి, ఎంపీపీలు గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు జోసెఫ్, వైసిపి నాయకులు మందపాటి జానకి రామరాజు, మళ్ల బుల్లిబాబు, జాజుల రమేష్, కొణతాల మురళీకృష్ణ, సకల గోవిందు, పెతకంశెట్టి జగన్మోహన్రావు, పెద్దాడ రామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాతా నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అమర్నాథ్

నిరాహారదీక్ష చేస్తున్న గోవిందు, వారి బంధువులు

కోర జగదీష్ నుంచి రక్షణ కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని ఎస్.రాయవరం మండలం కొర్రుప్రోలు గ్రామానికి చెందిన కొబ్బరి పీచు మిల్లు యాజమాని కొర్ర జగదీష్ నుంచి రక్షణ కల్పించాలని, ఆయన ఇవ్వాల్సిన సొమ్మును ఇప్పించాలని కోరుతూ అదే మండలం గుర్రాజుపేట గ్రామానికి చెందిన కొర్ని గోవిందు కుటుంబం సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు గోవిందు మాట్లాడుతూ జగదీష్ దగ్గర వ్యవసాయ పనులు చేసేందుకు నెలకు రూ.9వేలు చెల్లించేందుకు పదేళ్ల కిందట అంగీకరించారని తెలిపారు. అలా రెండేళ్లు చెల్లించారని, మూడో సంవత్సరం సొమ్ము ఇవ్వలేదన్నారు. అంతే కాకుండా తన కాడి ఎద్దులు అమ్మగా వచ్చిన రూ.25 వేలు కూడా జగదీష్ తీసుకున్నారని, ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించమంటే తనను కొట్టి చంపుతామని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగదీష్‌కు తానే రూ.2.75 లక్షలు అప్పు ఉన్నట్టు చెబుతున్నాడని తెలిపారు. ఆ అప్పు తీర్చేందుకు తనకు కొర్రుప్రోలు సర్వేనెంబర్ 164/2/8 లో ఉన్న ఎకరా 20 సెంట్లు భూమిపై కోర్టులో కేసు వేసి తన భూమిని కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు, రాజకీయ పలుకుబడి ఉన్న జగదీష్ నుంచి తనకు రక్షణ కల్పించి తనకు రావలసిన సొమ్ము ఇప్పించాలని గోవింద కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ జయరాం కోమటిని సత్కరిస్తున్న టిడిపి నాయకులు

మొబైల్ అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-యలమంచిలి రూరల్

తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కో-ఆర్డినేటర్ జయరాం కోమటి ఆర్థిక సాయంతో, టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు నేతృత్వంలో మొబైల్ అన్న క్యాంటీన్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజల కడుపు నింపటానికి జయరాం కోమటి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. వైసీపీ పాలన పేదల పాలిట శాపంగా మారిందని, ముఖ్యమంత్రి జగన్ ఒక సైకో అని ధ్వజమెత్తారు. అనంతరం జయరాం కోమటిని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం, సీనియర్ నాయకులు లాలం భాస్కరరావు, మండల అధ్యక్షులు గొర్లి నానాజీ, నియోజకవర్గంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఫెర్రో ఎల్లాయీస్ పరిశ్రమలకు
పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ఆందోళన

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలకు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లోని మైథాన్, అభిజిత్, ఆరసిఎల్ పరిశ్రమల వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్‌ను ప్రైవేటీకరణ చేసి ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. ఏప్రిల్ నుంచి ఒక్కొక్క యూనిట్‌కు రూపాయి 45 పైసలు చొప్పున అదనంగా విద్యుత్ భారం పడనుందని చెప్పారు. పెంచబోయే విద్యుత్ ఛార్జీల భారం సామాన్య గృహ వినియోగదారులపై కూడా పడుతుందన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె సోమునాయుడు, జి.రామకృష్ణ, ఆనంద్, దీపక, కార్మికులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంతో ఉద్యోగులకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి -అనకాపల్లి

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు కార్మికుల ఓట్లుతో అధికారం దక్కించుకున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఆయా వర్గాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయ పరిజ్ఞానం లేని జగన్ రెడ్డి, సకల శాఖమంత్రి సజ్జల రామకృష్ణారెడ్డితో కలిసి సిపిఎస్ రద్దు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రతినెల రూ.1500 కోట్లు ఉద్యోగుల వారి జీతాల నుంచి మినహాయించి, ఆ సొమ్మును వారి ఖాతాలకు జమ చేయకుండా మరోసారి దొంగ దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నవరత్నాల పథకాలకు ఇంటర్మీడియట్ బోర్డుకు విద్యార్థులు చెల్లించిన రూ.90 కోట్లు దారి మళ్లించారని, మరో రూ.43 కోట్లు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతి నెల ఒకటో తేదీకి జీతం ఇస్తే చాలు అన్నట్టు స్థితికి ఉద్యోగులను జగన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయులు టీవీలు చూస్తున్నారని, నిద్రపోతున్నారని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వ్యాఖ్యానించడం మానుకొని, వారానికి ఒకసారి ఢిల్లీకి ప్రజల సొమ్ముతో ఎందుకు వెళుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ.22 వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి పాల్గొన్నారు.

కాలయాపన చేస్తే పోరాటం ఉధృతం

92వ రోజుకు నేవీ నిర్వాసితుల ఆందోళన

ప్రజాశక్తి- రాంబిల్లి

తమ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు హెచ్చరించారు. మండలంలోని వాడనర్సాపురం వద్ద ఎన్ఎఓబి గేట్ ముందు నిర్వహిస్తున్న ఆందోళన సోమవారం నాటికి 92వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ ఫిషింగ్ జెట్టీ లేకుంటే తాము ఎలా చేపల వేట చేసేదన్నారు. జిల్లా అధికారులు అనేక సార్లు చర్చలకు పిలిచినా తమ జీవనోపాధి విషయంలో తగిన రీతిలో చర్చలు జరపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోట్లు, వలలకు రూ.6 లక్షల వరకు తాము ఖర్చు చేస్తే, రెండున్నర లక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని చెబితే ఎలా న్యాయం జరిగినట్టు అని ప్రశ్నించారు. మత్స్యకారులకు శాశ్వత ఉపాధి కల్పించే వరకు, లేదంటే జెట్టీ నిర్మించే వరకు ప్రతినెలా జీవన భృతి రూ.14,300 కొనసాగించాలని అడిగితే, పది నెలలు మాత్రమే ఇస్తామని, తరువాత చర్చలు జరుపుతామంటే ఇది నమ్మశక్యమేనా? అని వాపోతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా న్యాయం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. ఇన్ని రోజులుగా పనులు మానుకొని, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు, ఎనిమిది గ్రామాల జేఏసీ పెద్దలు, నిర్వాసితులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నేవీ నిర్వాసితులు

13,086 మందికి 'జగనన్న చేదోడు'

ప్రజాశక్తి-అనకాపల్లి

కులవృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు జగనన్న చేదోడు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు, దీని ద్వారా ప్రభుత్వ ఇచ్చే ఆర్థిక సహాయం వారికి ఉపకరిస్తుందని, గ్రామ/వార్డు సచివాలయం ప్రత్యేక అధికారి మంజుల వాణి పేర్కొన్నారు. స్థానిక గుండాల వీధి సచివాలయంలో జిల్లా బీసీ సేవా సహకార శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం అనకాపల్లి జిల్లాకు 13,086 మందికి మంజూరైన 13 కోట్ల 86 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6,260 మంది దర్జీ వారు, 4,629 మంది రజకులు, 2,197 మంది నాయీ బ్రాహ్మణులకు కలిపి మొత్తం ఈ ఆర్థిక సాయం విడుదల చేసినట్టు చెప్పారు. మొదటి విడత, రెండో విడతల్లో 24,645 మందికి రూ.24,64,50,000 అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ సహాయ ఎగ్జిక్యూటివ్ అధికారి రమణమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- మునగపాక రూరల్

రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ 51వ జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రం మునగపాకలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని ప్రసాద్ మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద ఆయన మిత్రమండలి ఆధ్వర్యాన ప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, డిసిసిబి మాజీ అధ్యక్షులు సుకుమార్ వర్మతో పాటుగా పలువురు నాయకులు ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ మిత్రమండలి వారు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.

బొడ్డేడ ప్రసాద్‌ను సత్కరిస్తున్న మంత్రి అమర్‌నాథ్ తదితరులు

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

చిన్నారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం బూడి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-దేవరాపల్లి : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని బోయిల కింతాడ సచివాలయం పరిధి, కింతాడ కొత్తూరు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ బూరె బాబురావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూడి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేలండర్, డైరీల ఆవిష్కరణ

ప్రజాశక్తి- దేవరాపల్లి : ఏపి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ ముద్రించిన 2023 కేలండర్, డైరీలను మండలంలోని తారువ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆవిష్కరించారు. దీనికి ముందు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని సూచించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ మద్దలేటి, ప్రధాన కార్యదర్శి కె.సంగీత రావు, కోశాధికారి బి.రవి, విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవానికి రూ.10 వేలు విరాళం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని వాడచీపురుపల్లి గ్రామపంచాయితీ పరిధి పందివానిపాలెం గ్రామంలో సంపత్ వినాయక ఆలయ ప్రథమ వార్షోత్సవానికి జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గం నాయకులు గొన్న రమాదేవి రూ.10 వేలు విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అర్జిల్లి అప్పలరాజు, వాడచీపురుపల్లి నాయకులు పాల్గొన్నారు.

స్పందనకు 165 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి పలు సమస్యలపై 165 అర్జీలు అందాయి. జిల్లా నలుమూలల వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులను జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, డిఆర్ఓ వెంకటరమణ, ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి కల్పనాకుమారి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎస్పీ కార్యాలయంలో..

ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ గౌతమి శాలి అర్జీలను స్వీకరించారు. చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. భూతగాదాలు, మోసాలు, కుటుంబ కలహాలు ఆస్తి తగాదాలకు చెందిన 26 అర్జీలు స్పందనలో వచ్చాయి.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గవరపాలెం మున్సిపల్ హైస్కూల్లో 1971- 72 ఏడాదిలో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం సందడిగా జరిగింది. గవరపాలెం నూకాంబిక ఆలయ సమీపంలోని పైనాన్సర్స్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ కలసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో గడిపారు. కార్యక్రమంలో బల్ల నాగభూషణం, బొడ్డేడ అప్పారావు, పిళ్ల శివ అప్పారావు, దాడి శివరామకృష్ణ, ఆర్ చంద్రరావు, ఆడారి కొండలరావు, కొణతాల సీతారామ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి- దేవరాపల్లి

గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని బోయిల కింతాడ గ్రామంలో సోమవారం గాంధీజీ 75వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ అర్పించారు. స్థానిక సర్పంచ్ బూరె బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోన శ్రీను, వార్డ సభ్యులు బొబ్బిలి అప్పలనర్సమ్మ, వైసిపి నాయకులు బొబ్బిలి రాము, కోన సత్యం, బొబ్బిలి పెద అప్పారావు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

అనకాపల్లి : బ్రిటీష్ పాలకుల నుంచి భారతదేశానికి

అనకాపల్లిలో...

స్వాతంత్ర్యం సిద్ధించడంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు మరువలేనివని జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రేపాక మధుబాబు, సాంఘిక సంక్షేమ శాఖ పర్యవేక్షకులు అల్లు వరబాబు అన్నారు. గాంధీ 75 వ వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళ అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రాణదాత అవార్డ గ్రహీత కొమెజు గణేష్, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది జ్యోతి, రమేష్, శ్రీనివాస్, సతీష్, చెన్నారావు, బీసీ కాలేజీ హాస్టల్ వార్డెన్ నవీన, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ యార్డ్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కప్పిలి జగన్మోహన్, బోడి వెంకటరావు, దొడ్డి జగదీష్, మల్ల గణేష్, ఆకుల నానాజీ, బుద్ధ భువనేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్ముని త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు

నర్సీపట్నంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

కొప్పిశెట్టి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : పట్టణంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలవేసి నివాళ లర్పించారు. స్థానిక సరస్వతి జంక్షన్ వద్ద నర్సీపట్నం ఆయుష్మాన్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబెర్, ప్రముఖ వ్యాపారవేత్త వెలగ నారాయణరావు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగిన వెంకటరమణ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిద్ద, ఆయుష్మాన్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కుసుమంచి వెంకటకృష్ణ, సెక్రటరీ సిరం లక్ష్మణ్, ట్రెజరర్ చెన్నా హరికృష్ణ పాల్గొన్నారు.

గొలుగొండ : స్థానిక శాఖా గ్రంథాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతిని గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళ అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.అప్పారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో కుష్టు వ్యాధి నివారణకుపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించడంతో పాటు చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు జిల్లాలో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకుంటామన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్ కుమార్, జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ శారదాబాయి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వడ్డాదిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది, స్థానికులు

అవగాహన ర్యాలీ

వడ్డాది : అవగాహనతోనే కుష్టు వ్యాధిని నివారించవచ్చని మానసికంగా కృంగిపోవద్దని వడ్డాది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్ మౌనిక అన్నారు. వడ్డాది పిహెచ్‌సి వద్ద సోమవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించి చికిత్స తీసుకుంటే అంగవైకల్యాన్ని నివారించవచ్చని చెప్పారు. పొడిబారిన, స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలు రెప్పలు రాలిపోవడం, చిటికెన బొటనవేలు సన్నబడటం, చెవి మీద, చాతి మీద బొడుపులు, కణతులు రావడం, ముక్కు అణిగిపోయి ఊపిరి పీల్చడం కష్టంగా ఉండటం వంటివి కుష్టు వ్యాధి లక్షణాలు అని పేర్కొన్నారు. ఈ లక్షణాలు ఉన్న వాళ్ళు సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తగిన వైద్యం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది అమ్మాజీ, గోపాలకృష్ణ, ఎల్‌టి సత్యారావు పాల్గొన్నారు.



నాగేశ్వరరావును అభినందిస్తున్న రాష్ట్ర నాయకులు

నాగేశ్వరరావుకు అభినందనలు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన బిల్లకుర్తి నాగేశ్వరరావును గ్రామస్తులు సోమవారం అభినందించారు. శనివారం అనకాపల్లి బొజ్జన్న కొండ వద్ద జరిగిన సంఘం జిల్లా సమావేశంలో నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘం నాయకులు ధనుంజయ చారి, అంగలకుర్తి సుశీలమ్మ, సుజాత, శివకోటి శ్రీనివాసరావు, మొగుడా వెంకటరమణ, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని జి.భీమవరం గంగాదేవి ఆలయం వద్ద సోమవారం విశ్రాంత ఉద్యోగులు ఆత్మీయంగా కలిశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు ఒకరినొకరు పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కలిసి పనిచేసిన సమయం నాటి, ఇతర అంశాలను ముచ్చటించుకున్నారు. ఎమ్‌వి తిరుమలరావు, బి వెంకట రమణ, పి త్రినాధ్ రావు, చప్పిడి ఆంజనేయులు, టి వి రమణమూర్తి, డివి రమణ రాజు పాల్గొన్నారు.

శివ శివాని పబ్లిక్ స్కూల్ 23వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పరవాడ : ఉక్కునగరం సెక్టార్-9లోని ఉన్న శివ శివాని పబ్లిక్ స్కూల్ 23వ వార్షికోత్సవం సోమవారం పాఠశాల క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ బట్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావు వార్షికోత్సవ నివేదికను వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శివ స్తుతి గణేష్ నృత్యం, మంజునాథ చరిత్ర, పంచభూత నృత్యం, స్వతంత్ర్య సమరయోధుడు కొమరం భీమ్ నృత్యం, వివిధ రాష్ట్రాల సంస్కృతులను ప్రతిభింబించే నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ ఉషా సంపతి, జాయింట్ జనరల్ సెక్రెటరీ సాక్షి సంపతి పాల్గొన్నారు.

చేతి బోర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-చోడవరం రూరల్ : మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో సర్పంచ్ రామానాయుడు ఆర్థిక సహాయం, సిఎల్పి మినిస్టర్ చర్చ్ ప్రోత్సాహంతో రెండు చేతి బోర్లు సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాడు భూలోక నాయుడు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న చెరుకు

పట్టించుకోని ఫ్యాక్టరీ యాజమాన్యం

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని సూరెడ్డిపాలెం చెరుకు తూనిక కేంద్రం నుండి ఫ్యాక్టరీకి పది రోజులుగా చెరకు తరలించకపోవడంతో అది ఎండిపోతుందని రైతులు, రైతు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ అధికారులు రైతులకు కటింగు ఆర్డర్ ఇవ్వడంతో సూరెడ్డిపాలెం చెరుకు తూనిక కేంద్రం వద్దకు రైతులు చెరకును భారీగా తరలించారు. అక్కడ నుండి లారీల ద్వారా చెరకును గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి అధికారులు సకాలంలో తరలించాల్సి ఉంది. కాని పది రోజులు కావస్తున్నా ఒక్క లారీని కూడా ఫ్యాక్టరీకి పంపకపోవడంతో చెరకు ఎండిపోయి బరువు పూర్తిగా తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా రసనాణ్యత కూడా తగ్గి ఫ్యాక్టరీకి కూడా నష్టం

సూరెడ్డిపాలెం కాటా వద్ద బళ్లపై ఎండిపోతున్న చెరుకు

వస్తుందని ఏపీ రైతు సంఘం నాయకులు రొంగలి ముత్యాల నాయుడు, వనము సూర్యనారాయణ చెబుతున్నారు. ఇప్పటికైనా సుగర్ ఫ్యాక్టరీ అధికారులు చర్యలు చేపట్టి తూనిక కేంద్రం వద్దకు తక్షణమే లారీలు పంపి చెరుకును తరలించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమానికి పెద్ద పీట

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలయుడు

సమస్యలు తెలుసుకుంటున్న బూడి

ప్రజాశక్తి - చీడికాడ: ప్రజా సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలయుడు తెలిపారు. మండలంలోని చిట్టి పల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనులు రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేస్తుందన్నారు. తాగునీటికి పెద్దపీట వేసి ఇంటింటి కుళాయిలు నిర్మించామని, గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ, జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి, సర్పంచ్ వంటకు నరసింహమూర్తి, ఎంపీడీవో జై ప్రకాష్ రావు, తహసిల్దార్ రాణి, వైసీపీ మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎర్ర అప్పారావు, నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న ఎంపీపీ, కార్యదర్శులు

ఎంపిడిఒకు ఘన సత్కారం

ప్రజాశక్తి -నక్కపల్లి: గణతంత్ర వేడుకల్లో ఉత్తమ అధికారిగా పురస్కారం అందుకున్న ఎంపీడీవో డి సీతారామరాజును మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఎంపీపీ రత్నం, ఈవోపిఆర్ డి వెంకటనారాయణ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోను సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించడంతోనే తనకు అవార్డు వరించిందన్నారు.

మాజీ సర్పంచులు మృతి

ప్రజాశక్తి-రావికమతం: మండలంలోని గుమ్మాల్లపాడు, చినపాచిల గ్రామాల్లో మాజీ సర్పంచులు సోమవారం గుండె నొప్పితో మతి చెందడంతో గ్రామాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి.వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మాల్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాలింగి శివయ్య నాయుడు(40) 2013లో ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికైనప్పటి నుంచి పలు విధాలుగా సేవలు అందించారు.చిన పాచిల మాజీ సర్పంచ్ సాసుబిల్లి హరిహరరావు(65) 2001లో సర్పంచ్‌గా ఘనవిజయం సాధించారు.అలాగే చినపాచీల కోపరేటివ్ అధ్యక్షునిగా పలు సేవలు అందించారు. మాజీ సర్పంచులు ఇద్దరు ఒకేరోజు గుండె పోటుతో మరణించడంతో గ్రామాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మాజీ సర్పంచ్ శివయ్య నాయుడు అంత్యక్రియలో చోడవరం మాజీ శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు, మాజీ జడ్పిటిసి రాజనకొండ నాయుడు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. హరిహరరావు అంత్యక్రియల్లో వైసిపి నాయకులు కంచిపాటి జగన్నాధ రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు

ఎమ్మెల్యే బాబూరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -నక్కపల్లి : జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని ఉపమాక గ్రామంలో సోమవారం జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అనేకసార్లు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చారని, పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రూ.74 లక్షలతో గ్రామంలో ప్రాజెక్టు పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టాలని, ఇళ్ల స్థలాలు, ఇల్లులు మంజూరు చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు. నక్కపల్లి లో 2 కోట్ల 5 లక్షల నిధులతో గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెదుళ్లపాలెం 38 లక్షల నిధులతో నాడు నేడు పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అప్పలనరస, జయ రత్నకుమారి, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఉపమాక ఎంపీటీసీ సభ్యురాలు కొల్లాటి పార్వతి, వైసీపీ నాయకులు కష్ణ,కొప్పిశెట్టి హరిబాబు , కొల్లాటి బుజ్జి, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవింద్,తాతబాబు,గొర్ల బాబూరావు, శేషారత్నం, ఉప సర్పంచ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వమాట్లాడుతున్న హెచ్ఎం

టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నక్కపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులతో హెచ్ఎమ్ రాణీలలిత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండ టంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో ప్రతిరోజు పాఠశాలలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఇంటి దగ్గర కూడా తమ పిల్లలను చదివించాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు మేరకు విద్యార్థులు తమ పిల్లలపై దృష్టి సారిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సత్యవతి, కిరణ్మయి, విమలాదేవి, కళ్యాణి, లక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సౌజన్య

రోడ్ల పనుల పరిశీలన

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్: మున్సిపాలిటీ 9వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను ఆ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ పాల్గొన్నారు.

ఐక్యతతో సమస్యల పరిష్కారం

కార్పెంటర్ల అసోసియేషన్ విశాఖ జిల్లా కన్వీనర్ శరత్

మాట్లాడుతున్న శరత్

ప్రజాశక్తి-గొలుగొండ: విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యతగా ఉండాలని కార్పెంటర్ల అసోసియేషన్ విశాఖ జిల్లా కన్వీనర్ పెదపాటి శరత్ సూచించారు. సోమవారం గొలుగొండ మండలం కేడిపేట పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వ బ్రహ్మణులంతా ఏకతాటిపై నడిచి సమస్యలు, హక్కులు సాధించుకోవాలఇన ఆయన పిలుపునిచ్చారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పెదపూడి నర్సింహమూర్తి, వింజరపు వీరబాబు, కార్యదర్శి నరేష్, మండల ప్రెసిడెంట్ దిగుమర్తి సతీష్, మండల వైస్ ప్రెసిడెంట్ తారమపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్, అధికారులు

సమస్యలను నిర్భయంగా తెలపాలి

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఎం. గాదంపాలెంలో పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ నల్లబెల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీలో పలు సమస్యలను ప్రజలు అధికారులు, గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యుకు నిర్భయంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, ఇన్‌చార్జ్ ఈఒపిఆర్‌డి రఘు, సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం అధికారి మడ్డు అప్పారావు, చోద్యం గ్రామ కమిటీ వైసిపి అధ్యక్షులు పోతల సత్యనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు..

ధాన్యం కొనుగోలుపై అసంతృప్తి

వ్యవసాయ శాఖ జెడి దృష్టికి తీసుకెళ్లిన తహశీల్దార్

అధికారులను ప్రశ్నిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో ఖరీఫ్ సీజన్లో పండించిన ధాన్యంను అధికారులు కొనుగోలు చేపట్టకపోవడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారారు. మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రం వద్ద అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తహసిల్దారు జానకమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి అరుణకుమారి, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి హాజరయ్యారు.మండల వ్యాప్తంగా మూడు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, ఇంతవరకు కేవలం 652 టన్నులు మాత్రమే కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు, దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపిటిసి సభ్యులు పి.సూర్యారావు మాట్లాడుతూ, ధాన్యం పండించి మూడు నెలలుగా కావస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని తెలిపారు. కొన్ని గ్రామాలలో రైతుల నుంచి తీసుకున్న ధాన్యం తిరిగి మిల్లర్లు వెనక్కి పంపించేయడంతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. వైసిపి నాయకులు సిద్దాబత్తుల సత్తిబాబు (రైతు) మాట్లాడుతూ, ఇంతవరకు మండలంలో రంగు మారిన, తేమ శాతం అధికంగా, ముక్క శాతం అధికంగా ఉన్న ధాన్యాన్ని అధికారులు గుర్తించలేకపోయారని నిలదీశారు. రైతులు పరిస్థితి తెలుసుకున్న తహసిల్దారు జానకమ్మ వ్యవసాయ శాఖ జెడితో మాట్లాడారు. మండలంలో కొనుగోలు చేయాల్సిన ధాన్యంపై ఆయనకు వివరించారు. వీలైనంత త్వరలో ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నియామక పత్రం ఇస్తున్న కన్వీనర్, పార్టీ అధ్యక్షులు

కన్వీనర్లు, గృహసారథుల నియామకం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో సోమవారం పలు సచివాలయాలకు మండల కన్వీనర్ పాణి శాంతారాం, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో కన్వీనర్లు, గృహ సారథులను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సచివాలయం పరిధిలో 50 కుటుంబాలకు ఇద్దరు గృహ వారదులు, ముగ్గురు చొప్పున కన్వీనర్లను ఎంపిక చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందే విధంగా కృషి చేస్తారన్నారు. పాతమల్లంపేట సచివాలయ పరిధిలో 26, గొలుగొండలో 40, జోగుంపేటలో 30, పప్పుశెట్టిపాలెం పరిధిలో 24 మంది గృహ సారథులను నియమించామన్నారు. నాలుగు సచివాలయాలకు ముగ్గురు చొప్పున 12 మంది కన్వీనర్లను ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామ పెద్దలు సమక్షంలో ఎంపిక చేశామన్నారు. ఎంపికైన కన్వీనర్లు, గృహ సారధులు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల యూత్ కోఆర్డినేటర్ మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ ఎస్.రమేష్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఆర్‌డిఒ

వినతులను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంను ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, స్పందనలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించి హౌసింగ్ అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి అందరూ ఇల్లులు నిర్మించేలా ప్రోత్సహించాలని తెలిపారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఐక్యవేదిక పరిరక్షణ ఉపాధ్యక్షులువై మాకిరెడ్డి భూ సమస్యపై స్పందనలో ఫిర్యాదు చేశారు.

గోతులు పూడ్పిస్తున్న సిఐ

రహదారిపై గోతులు పూడ్చివేత

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంటలో అధ్వాన్నంగా ఉన్న బిఎన్ రహదారిపై గోతులను కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాజ్ మహమ్మద్ పూడ్చి వేయించారు.రోలుగుంట నుంచి రావికమతం వరకు బిఎన్ రోడ్డు పూర్తిగా మరమ్మత్తుకు గురై పెద్ద పెద్ద గోతులుగా మారాయి. దీంతో, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సిఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మట్టితో రోడ్డుపై గోతులు పూడ్చివేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగకార్తీక్ పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న మహిళా కళాకారులు

సభలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ఉక్కు ప్రజా గర్జన దృశ్య మాలిక

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన సోమవారం ఉక్కు నగరంలోని త్రిష్ణా మైదానంలో జరిగిన ఉక్కు ప్రజా గర్జన సభ విజయవంతమైంది. వేలాదిగా జనం తరలివచ్చారు. స్టీల్ టౌన్‌షిప్‌లో ఎక్కడ చూసినా జనమే కనిపించారు. 'ఉక్కు' నినాదం మార్మోగింది. నేతల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు చైతన్యం నింపాయి.

మంత్రి అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పలకరింపు

ఆకట్టుకున్న కళాకారుని అభినయం

అమర్‌నాథ్, వి.శ్రీనివాసరావు కరచాలనం

సుబ్బారెడ్డితో మాట్లాడుతున్న రామకృష్ణ

హెటిరో పైపులైన్ అనుమతులు రద్దు చేయాలి

వినతి పత్రం ఇజేస్తున్న అప్పలరాజు, మత్స్యకారులు

ప్రజాశక్తి -నక్కపల్లి:హెటిరో కంపెనీ కొత్తగా రెండవ పైపు లైన్ వేసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం మత్స్యకారులతో కలిసి ఇన్‌చార్జ్ తహాశీల్ధార్ నీరజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు, మత్స్యకారులు మాట్లాడుతూ, కంపెనీ వ్యర్థ రసాయన జలాలను పాత పైప్‌లైన్ ద్వారా సముద్రంలోకి వదలడంతో మత్స్య సంపద నశించి ఉపాధి కోల్పోవడం జరిగిందన్నారు. కంపెనీ కాలుష్యంతో అనేక రకాల రోగాల బారినపడుతున్నామని, కొత్తగా పైపు లైన్ ఏర్పాటు చేస్తే ఉపాధి కోల్ఫోయి గ్రామాలు ఖాళీ చేసి వెళ్లి పోవలసిన పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ కొత్తగా వేస్తున్న పైపులైనుకు అనుమతులు ఇవ్వవద్దని కోరుతూ గత 424 రోజుల నుండి మత్స్యకారులు మహాశాంతియుత ధర్నా చేస్తున్నారని,ప్రభుత్వాలు స్పందించక పోవడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేయడం జరిగిందని, విచారణలో ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పైపులైన్ వేసుకోవడానికి అనుమతులు ఇచ్చారన్నారు. అనుమతులు ఇచ్చినా ఎట్టి పరిస్థితుల్లోనూ పైపులైను వేయడానికి అంగీకరించే పరిస్థితి లేదని, పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిక్కి సత్తయ్య, గోసలస్వామి, మైలపల్లి మహేష్ బాబు, చేపలు సోమేష్, పిక్కి దావీదురాజు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో వినతి

నక్కపల్లి:హెటిరో రెండవ పైపులైనుకు అనుమతులు ఇవ్వవద్దని డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందనలో ఫిర్యాదు చేసినట్లు మత్స్యకార నాయకులు వాసిపిల్లి నూకరాజు, గోసల సోమేశ్వరరావు తెలిపారు. హెటిరో రెండవ పైపులైనుకు వ్యతిరేకంగా మత్స్యకార గ్రామాల ప్రజలు 424 రోజుల నుండి శాంతియుతంగా ధర్నా చేస్తుంటే సిఆర్ జెడ్ నుండి పైప్ లైన్‌కు అనుమతులు వచ్చాయని, ఇది ప్రజా వ్యతిరేక చర్యని అన్నారు. అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ నుండి వచ్చే వాయు, జల కాలుష్యం కారణంగా ప్రజలు అనేక రోగాలు బారిన పడి అనేక మంది మరణించారని తెలిపారు.

చట్ట సభలో స్థానం కల్పించాలి

ప్రజాశక్తి -మాకవరపాలెం: చట్ట సభలో వెనుకబడిన రెల్లిలకు చోటు కల్పించాలని రెల్లి సంఘం నేత ఎర్రం శెట్టి పాపారావు డిమాండ్ చేశారు. సోమవారం కొండలగ్రహారంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రెల్లి కులస్తులను గుర్తించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వడ్డాది దేవుడు, బంగారి రాజబాబు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాపారావు

కో-ఆప్షన్ సభ్యుని ఎన్నికపై సమావేశం

ప్రజాశక్తి కోటవురట్ల:వచ్చే నెల 3న జరిగే కోఆప్షన్ సభ్యుని ఎన్నికకు సంబంధించి సోమవారం మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ అధికారులు, ఎంపీటీసీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల మండల కో ఆప్షన్ సభ్యురాలు ఎం.సువర్ణ లత రాజీనామా చేయడంతో ఆ పదవిని భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపిటిసి సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సిహెచ్ సుజాత, బికేపల్లి ఎంపిటిసి రాంబాబు, అన్నవరం ఎంపీటీసీ రమణమ్మ, కోటవురట్ల ఎంపిటిసిలు, సూర్యారావు, రాంబాబు, కైలాస పట్నం ఎంపీటీసీ వెంకటరమణ, కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి